Visit the following link for details:
http://www.avkf.org/BookLink/view_authors.php?cat_id=2571

**Title:** Manogatham
**Subject:** MODERN POETRY
**Year of Publication:** 2001

# మనోగతం

## కవితా సంపుటి

ఇంద్రచాపం సప్తవర్ణ సమ్మిశ్రితమన్న విషయం అందరికీ తెలిసినట్టిదే. వీటిలో నీలివర్ణాన్ని ఆరోగ్య ప్రదాతగా, ఊదాను ఆహ్లాదకారిగా, ముదురునీలాన్ని ఆకాశానికి ప్రతీకగా, ఆకుపచ్చను వృక్ష, పంటల ప్రగతి చిహ్నంగా, పసుపు పచ్చను స్వచ్ఛతగా, నారింజ రంగును త్యాగానికి సంకేతంగా, ఎరుపును బీభత్సానికి గుర్తుగా భావించుకుంటుంటాం. అయితే ఈ భావన సామాన్య ప్రజల ఆలోచనలలో కంటె భావుకత బలంగా ఉన్న సృజనాత్మక రచయితల, కవుల రచనలలో ఎక్కువగా ఉంటుంది.

మనకు షడ్రుచులు ఉన్నాయి. మనం తీపిని ఇష్టంగా తింటాం. దానిని అతిగా తింటే మొహం మొత్తి దానిపేరు తలచుకుంటేనే వాంతి వచ్చే పర్యంతం అవుతుంది. అయితే ఉప్పూ, పులుపూ, కారాలను ఎక్కువగా ఆస్వాదిస్తాం. వగరు, చేదులను తినలేం. ఏ మందుగానో అయితే తప్పనిసరిగా తీసుకుంటాం.

సప్తవర్ణాలు ప్రకృతిలో ఉన్నవే. షడ్రుచులు మనిషి తన జీవితంలో, అనుభవంలో ఉండినవే. మనిషి జీవితం కూడా సప్త వర్ణాల సంకేతాలకు చెందిన అనుభూతులూ, షడ్రుచుల వలె ఆహ్లాదాన్నీ, ఆవేదననీ కల్పించే సంఘటనలతో నిండినట్టిది. ఏ మనిషి జీవితం కూడా నూటికి నూరుపాళ్ళూ ఆనందమయం కాని, ఆవేదనా భరితం కాని కాదు. ఉన్నదల్లా వాటి నిష్పత్తిలో ఉన్న భేదాలే. "మనిషి జీవితాన్ని నిర్దేశించేది అతని పూర్వజన్మ కర్మఫలం" అన్న నమ్మకాన్ని కొంచెంసేపు అవలపెట్టే స్పష్టంగా కనిపించేది, మనిషి దీనావస్థకు కారణాలుగా కనిపించేవి–స్వయంకృతి, ఇతరులు చేసిన దుర్మార్గం, సమాజం నెరపే అకృత్యాలు, బాధ్యతలను విస్మరించి స్వార్థమే పరమావధిగా భావించి ఎంతటి దౌష్ట్యానికైనా, నీచానికైనా దిగజారే పాలకులు వంటివి. వీటిలో కొన్ని మనం సరిదేసుకోగలిగినట్టివి. చాలావరకు మన చేతిలో లేనట్టివి. మరి, ఈ దైన్య పరిస్థితిని చూసి ఎవరికి వారు కుమిలిపోవలసిందేనా? ఏమీ చేయలేమన్న నిర్వేదంలో కొట్టుమిట్టాడవలసిందేనా? సగటు మనిషైతే అంతే చేస్తాడు. అదే స్పందించే హృదయం కల రచయితైతే తన ఆలోచనలకు అక్షరరూపం ఇస్తాడు. ఆ అక్షరాలను అగ్నికణాలుగా మార్చి తన ఆవేదననూ, ఆక్రోశాన్ని ఆగ్రహాన్ని వెళ్ళగక్కుతాడు. అయితే ఇవి ఎంత గాఢంగా పాఠకుల హృదయాలలోకి చొచ్చుకుపోగలవనేది ఆ రచయిత భావవ్యక్తీకరణ సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది.




శ్రీ చంద్రుపట్ల తిరుపతిరెడ్డి గారి 'మనోగతం' కవితా సంపుటిలో 50 కవితలున్నాయి. వస్తుపరంగా చూసుకుంటే వీటిలోని మూల అంశాలన్నీ ఇంచుమించు అన్నింటినీ గతంలో ఎందరో కవులు తమ వచన కవితలలో ఘోషించినట్టివే. అయితే వారు వేరైనప్పుడు, వారి ఆలోచనా సరళిలో భిన్నత్వం ఉన్నప్పుడు, వారి వ్యక్తీకరణలో కూడా తేడా ఉంటుంది. ఒక్కొక్కరి వ్యక్తీకరణ ఇతరులు చేసిన దానికంటె బలంగా ఉండొచ్చు. ఇందులో కొన్ని కవితలను చదివినప్పుడు అదే అనిపిస్తుంది. రామాయణాన్ని ఎందరు మళ్ళీ మళ్ళీ రాయలేదు? దేని అందం దానిదే, కవితలు కూడా అంతే – దేని భావవ్యక్తీకరణ దానిదే.

**పుటలు:100** **పేపర్‌బ్యాక్**